## ఎల్లప్పుడూ దేవుడి ఆశీస్సులుండాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, డిసెంబర్14: దేవుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా గుడిపాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బైబిల్ ప్రార్థన మందిర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తి బైబిల్ మిషన్ పాస్టర్ అద్భుతకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ చర్చి ప్రాంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఆదేవుడితో పాటు పాస్టర్ అద్భుతకుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దేవుడి కృపతో రెండు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండేటట్టు అశీర్వదించాలని కోరారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, ఉపసర్పంచ్ రంజిత్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి సన్మానం



ఎ మ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

అలంపూర్, డిసెంబర్ 14: అలంపూర్ మండలం కోనేరు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని కలిశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయుడుకి భారీ మెజార్టీ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లపుడూ బీఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉంటామన్నారు.

## యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేయాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 14 : జూరాల ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు సాగునీరు విడుదల చేయాలంటూ తెలంగాణ రైతాంగ సమితి సభ్యులు గురువారం కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూరాల కుడి కాలువ కింద దాదాపు 35 వేల ఎకరాలు సాగవుతుందని, నీరు విడుదల చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రభుత్వం సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గోపాల్, సత్యరెడ్డి, మహిమూద్, మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు పూజా సామాగ్రి విక్రయానికి వేలం

ఇటిక్యాల డిసెంబర్ 14: మండలంలోని బీచుపల్లి క్షేత్రంలో 2024 జనవరి 1 నుంచి 2024 డిసెంబర్ 31 వరకు కొబ్బరికాయలు, వాహన పూజాసామాగ్రి, కిరాణం విక్రయం, తలనీలాల సేకరణ, స్వామివారి రక్షాకంకణాల విక్రయం, రెండు హోటళ్లు (మూడేండ్లు) నిర్వహణ కోసం శుక్రవారం క్షేత్ర కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామన్‌గౌడ్ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు టెంకాయలు, వాహన పూజాసామాగ్రి, కిరాణం విక్రయానికి గాను రూ. 6 లక్షలు, తలనీలాల సేకరణ, రక్షాబందన కంకణాల విక్రయానికి రూ. 2లక్షలు, హోటల్ నిర్వహణకుగాను రూ.50 వేలు దేవస్థాన ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ పేరున డీడీ తీసి శుక్రవారం 12.30 లోపు ఈవో కార్యాలయములో అందజేయాలని పేర్కొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకే 'ఉన్నతి ప్రోగ్రాం'

మానవపాడు, డిసెంబర్ 14: విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతి కార్యక్రమం చేపట్టిందని ఎంఈవో శివప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన ప్యానెల్ టీంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్యానల్ టీం సభ్యులు ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌వో అనురాధ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

గద్వాలటౌన్, డిసెంబర్ 14: స్వచ్ఛభారత్‌లో భాగంగా గద్వాల మున్సిపాలిటీ ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలో గురువారం వివిధ పాఠశాలల్లో పరిశుభ్రతపై విద్యార్థులకు, పబ్లిక్ టాయిలెట్ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు పాల్గొన్నారు.

# వైభవంగా వరాహాంజనేయస్వామి రథోత్సవం

- వేలాధిగా తరలి వచ్చిన భక్తులు
- గోవింద నామస్మరణతో మార్మోగిన కొత్తపల్లి

అయిజ, డిసెంబర్ 14: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కొలువు దీరిన వరాహాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి రథోత్స వం వైభవంగా నిర్వహించారు. ముందుగా వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు, రథాంగ హోమం నిర్వహించారు. ఈనంతరం పూలు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామివారి రథోత్సవం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

### ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

వరాహాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. పోటీలను సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం వృషభాలతో వ్యవసాయం చేసి అలసిపోయిన రైతులు సంతోషం కోసం ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నడిగడ్డ ప్రాంతంలో బండలాగుడు పోటీలకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. పోటీల్లో 13 జతల వృషభరాజులు పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అంకుముందు వరాహాంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీల విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న సింగిల్ విండో మాజీ చైర్మన్



రథం ఎదుట హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

## సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఇటిక్యాల, డిసెంబర్ 14: రైతులు యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న పంటలో సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి భరత్‌సింహ్ సూచించారు. మండలంలోని చాగాపురం గ్రామ పరిధిలో సాగుచేసిన మొక్కజొన్న పంటను ఆయన గురువారం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించామన్నారు. నివారణ కోసం రైతులు పొలంలో లింగాకర్షక బుట్లు ఏర్పాటు చేసుకొని పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడు కనిపెట్టాలన్నారు. పురుగు ఉధృతిని బట్టి స్పైనటోరం మందును లీటర్ నీటికి ఒక మిల్లీలీటర్ చొప్పున మొక్కల సుడులపై పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వరి సాగుపై రైతులకు అవగాహన

మల్దకల్, డిసెంబర్ 14 : మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం రబీ సీజన్‌లో వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు పాపన్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన ఏవో రాజశేఖర్, ఏఈవోలు ఖాజా పాషా, రాహుల్‌లతో కలిసి సందర్శించి కూలీలకు వరి నాటే పద్ధతిని వివరించారు. మొక్కకు మొక్కకు మధ్య దూరం ఉండాలని దీని వల్ల సూర్య కిరణాలు తగిలి క్రిమి కీటకాల బెడద ఉండదని వివరించారు. రైతులు వరినాటే ముందు ఏఈవోల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు కిశోర్‌కుమార్, హారిక, మేఘన, సుజాత, భాస్కర్, పల్లవి, రైతులు పాల్గొన్నారు.

## రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

అయిజ, డిసెంబర్ 14 : కొత్తగా పట్టాదార్ పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో శంకర్‌లాల్ తెలిపారు. గురువారం పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈవోలతో కలిసి ఏవో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ఏడాది యాసంగి పంటకు సంబంధించి ప్రభుత్వం రైతు బంధు డబ్బు జమ చేస్తుండటంతో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ దరఖాస్తుకు జత చేసి ఏఈవోలకు అందజేయాలని సూచించారు.

## ద్విచక్ర వాహనంలోకి దూరిన పాము

గద్వాల అర్బన్, డిసెంబర్ 14 : ద్విచక్ర వాహనంలోకి పాము దూరిన ఘటన గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. కోర్టు ఆవరణలో ఓ వ్యక్తి తన స్కూటర్‌ను పార్క్ చేయగా అందులోకి పాము దూరింది. గమనించిన స్థానికులు, వాహనదారుడు పామును వాహనం నుంచి బయటకు తీసేందుకు యత్నించగా బుసలు కొట్టడంతో భయాందోళన చెందారు. అనంతరం పాములు పట్టే వ్యక్తిని పిలిపించడంతో ఆయన వాహన విడి భాగాలను తొలగించి పామును బయటకు తీయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల తనిఖీ

మల్దకల్, డిసెంబర్ 14 : మండలంలోని విఠలాపురం, ఎల్కూర్ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లను గురువారం ప్రోగాం ఆఫీసర్ డా. రాజు, జిల్లా ప్రోగాం కో ఆర్డినేటర్ శ్యాంసుందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎన్సీడీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులను ప్రతి నెల పరిశీలించి మందులు ఇవ్వాలన్నారు. ఆశాలు గర్భిణులను మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తీసుకెళ్లి పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ హారిక, ఆశాలు పాల్గొన్నారు.


SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

| SNo. | VEHICLE ID. | VEHICLE DESCRIPTION | MODEL |
|---|---|---|---|
| 1. | AP22AK-7303 | JOHN DEERE 5310 HARVESTER | 2007 |

పై వాహనం తేదీ: 15-12-2023 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ ఆటోమాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 Ziauddin Mohd 9949237303

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయడమేమనగా, మహబూబ్‌నగర్ పట్టణం క్రిస్టియన్ కాలనీలోని రైన్‌బో స్కూలు వెనుక వైపున ఈ స్కూలుకి మరియు మహబూబ్ అలి ఇంటికి మధ్య గల ప్లాటు నెం.18 బ్రహ్మయ్య రిటైర్డ్ టీచర్‌కు సంబంధించినది. కొంత మంది వ్యక్తులు ఈ ప్లాటు నెంబరును 61 ప్లాటు నెంబరుగా చూపించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలిసింది. సదరు ప్లాటుకు సంబంధించి కొనుగోలు చేసినా లేదా ఏదైన ఆర్థిక వ్యవహారం జరిపినా లేదా ఈ ప్లాటులోనికి అనుమతి లేకుండా ప్రవేశించినా అట్టి వ్యక్తులపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

A. GOPALA CHARY Advocate
Flat No: 403, Rao Appts. Maruthi Nagar, Moulali Post HYD-40,
Email: agochary5555@gmail.com

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ సయ్యద్ అఖ్తర్ తండ్రి మహబూబ్, వయస్సు 63 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 11-86, అచ్చంపేట పట్టణ, నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేట మండలం మరియు టౌన్ శివారులో గల భూమి సర్వే నం.287 లో గల ప్లాట్ నెం. 27 వైశాల్యం 121.00చ॥గ॥లు ఇందుకు సమానమగు 100.420 చ॥మీ॥ల ప్లాటును శ్రీ **మహమ్మద్ మునీరుద్దిన్ తండ్రి యం.డి. జబ్బార్,** నివాసం అచ్చంపేట టౌన్ మరియు మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా గారి దగ్గర తేది: 24-05-2004 రోజున డాక్యుమెంట్ నం. 598/2004 అచ్చంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ద్వారా కొనుగోలు చేసినాను. అట్టి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు 80/1997, తేది: 07-01-1997 గలది తేది: 08-12-2023 రోజున అందాజ సమయం ఉదయం 10:30లకు నేను అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ ఆర్.టి.సి. బస్సులో వెళ్ళచుండగా పోయినది.. అట్టి ప్లాటు పై వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ శాఖ నందు ఋణ మంజూరి కొరకు దరఖాస్తు చేసి యున్నారు. ఒకవేళ సదరు డాక్యుమెంట్ అసలు దస్తావేజు ఎవరైనా కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ దిగువ సంతకందారుని వద్ద సంప్రదించగలరు.

G.RAJENDER, Advocate
Ranga Reddy Complex, Main Road, Achampet, Cell No.9440231223

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794